# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 8 నవంబర్ 2025 పేజీలు 8




# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసఫ్ గూడ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు.ఇతర పార్టీలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు,విద్యావంతుడని,అతడిని గెలిపించుకుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ,నవీన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఒక్కొకరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్,వడ్డీలేని రుణాలు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తూ మహిళలకు భరోసా కల్పిస్తున్నామని ఆమె వివరించారు.ఫేక్ సర్వేలతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నించినా కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టం చేశారు.కాంగ్రెస్? అంటేనే పేదల ప్రజల ప్రభుత్వమని,సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచారంలో ఆమెతో పాటు సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బోరబండ డివిజన్ యువత భారీగా కాంగ్రెస్‌లో చేరిక



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్‌కు చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన యువత నేడు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువత చేరికతో స్థానిక కాంగ్రెస్ బలోపేతం చెందినట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కొత్తగా వచ్చిన యువతకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హర్బజ్, మున్నీస్, నవాజ్, షాహిద్, ఆసిఫ్, రహిమాన్, రియాన్, ఇబ్రహీం, ఫిరోజ్, అభుజార్, వినయ్, అజార్, సిరాజ్, సయ్యద్ రిహాన్ సహా మరికొందరు యువకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో నవీన్ యాదవ్ సేవాభావం, నాయకత్వం మాకు నమ్మకాన్ని కలిగించింది. మేము ఆయన గెలుపులో భాగస్వాములవుతాము. యువత అభివృద్ధి మరియు సమాజ సేవ కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలిసి పనిచేస్తాము" అని తెలిపారు.

పార్టీ శక్తి పెరిగింది

స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ యువత కాంగ్రెస్ వైపు రావడం పార్టీ శక్తిని మరింత పెంచుతోంది. ప్రాంత అభివృద్ధి కోసం యువత భాగస్వామ్యం కీలకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వందేమాతరం గౌరవ వేడుకలో పాల్గొన్న డా. రాజారావు-డా.నాగార్జున-డా. పద్మావతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః వందేమాతరం గీతం పుట్టి 150 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో జాతీయ గౌరవ వేడుకను పురస్కరించుకుని శుక్రవారం భారతమాతకు అంకితమైన పవిత్ర గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి అయిన ఈ చారిత్రక సందర్భంలో మన మందరం ఎంతో గర్వంతో తలెత్తుకుంటున్నామని ఆయన చెప్పారు. డా. పద్మావతి ప్రసంగిస్తూ 1870 లలో మహానుభావుడు బంకిమ్‌చంద్ర ముఖర్జీగారు రచించిన వందేమాతరం గీతం మన దేశ భక్తి,స్వాతంత్ర్యోధ్యమం,జాతి ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని,ఈ గీతం వినగానే ప్రతి భారతీయుడి హృదయంలో జాతి ప్రేమ జ్వాలలు రగులుతాయన్నారు. వందేమాతరం అనే రెండు పదాలు మాత్రమేకాదు,అది ఒక ఆత్మవిశ్వాసం,సమర్పణ,త్యాగం,మాతృభూమిపై ప్రేమకు ప్రతీకగా ఈ గీతం మనకు గుర్తుకు వస్తోందన్నారు. డా. నాగార్జున మాట్లాడుతూ 1 150 ఏళ్ళ ప్రస్థానంలో వందేమాతరం మనకు ప్రేరణగా నిలుస్తూనే ఉంటుందని మనమందరం ఈ గీతాన్ని గర్వంగా పాడుతూ,దాని ఆత్మను మన జీవితంలో నిలబెట్టుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్,విద్యార్థులు తదితరులు పాల్గొని ప్రత్యేకంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

వెంగళ రావు నగర్ కాలనీ లో నవీన్ యాదవ్ కు మద్దతుగా సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగమయి తో కలసి పాదయాత్ర చేస్తూ ప్రచారం చేస్తున్న ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి. రవి శేఖర్ రెడ్డి



## జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘనంగా జరిగిన వందేమాతరం సామూహిక గీతాలాపన



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జాతీయ గేయం వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరివన్ పలని,జి. ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారితోపాటు వివిధ విభాగాల అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.



వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,సభ్యుడు లక్ష్‌జాగిర్దార్, శ్రీగుజరాతి ప్రగతి సమాజ్ కార్యకారిణి సదస్స భారతీ పటేల్, బి.జె.పి. మైనార్టీ మోర్చా నేత హర్‌ప్రీత్‌సింగ్‌లు శుక్రవారం ప్రత్యేకంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి,లోక్‌సభ సభ్యురాలు డి.కె. అరుణలనుకల్సి గోమాత,భారతమాత జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించి, వందేమాతరం గీతం శుభకాంక్షలు తెలియజేశారు. అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ః



జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా శంకర్‌లాల్ నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మరియు వనపర్తి ఎమ్మెల్యే తుడి మాఘారెడ్డి, ఎస్‌టి సెల్ స్టేట్ కో-ఆర్డినేటర్ రమేష్ నాయక్ ఇతర కాంగ్రె నాయకులు పాల్గొన్నారు. - అల్లాపూర్, మేజర్‌న్యూస్



జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపించాలని మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులు వాసాల తిరుపతి శ్రీకృష్ణ నగర్ లో ఇంటింటా ప్రచారం చేశారు. మేజర్ న్యూస్/జూబ్లీహిల్స్

## వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించవద్దు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వారసత్వ రాజకీయాలకు కాలం చెల్లిందని, అటువంటి రాజకీయాలను ప్రజలు ప్రోత్సహించవద్దని సిటిజన్స్ ఫోరం తెలంగాణ , జన్ సేవా సంఘ్ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం సిటిజన్స్ ఫోరం నేతలు రిటైర్డ్ ఐ జి పి ఆకుల నరసింహ, సామాజిక కార్యకర్త నూతి చలపతి, జన్ సేవా సంఘ్ నేతలు ఆర్పీసింగ్ , భినీత్ సింగ్ లు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడారు. జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని విలువలు కలిగిన నేతను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కోసం పనిచేసే నేత ఎన్నికైనప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్యం ప్రభుత్వాలే నిర్వహించాలని కోరారు. పాలకులకు ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉండాలని పేర్కొన్నారు. అవినీతి, బందు ప్రీతి లేని నాయకులు సమాజానికి అవసరమని అన్నారు. దేశం పట్ల ప్రజా ప్రతినిధులకు భక్తి ఉండాలని సూచించారు. కుల, మతాలు లేని సమాజ నిర్మాణం జరిగిన నాడు ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేటువంటి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## 9న సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనెల 9న ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తు న్నామని మల్కాజిగిరి శాఖ, భారత్ భారతి సంస్థ ప్రతిని ధులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సంస్థ సౌత్ ప్రభారి డాక్టర్ మీనాక్షి పద్మనాభన్ ఇతర ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. సికింద్రాబాద్ , తిరుమలగిరి ప్రాంతంలోని లాల్ బజార్ సమీపానగల అయ్యప్ప దేవస్థానంలో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వందేమాతరం ఆవిర్భవించి నేటికీ 150 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ వేడుకలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి దాదాపుగా 150 మంది కళాకారులు తమ రాష్ట్ర నృత్యాలను ప్రదర్శించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ నాయర్ సేవా సొసైటీ చైర్మన్ కర్నాల్ సుదర్శన్ జి హాజరవుతున్నట్లుగా వెల్లడించారు. అందరూ పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో సంస్థ తెలంగాణ సెక్రటరీ డాక్టర్ బృంద, కోఆర్డినేటర్ డాక్టర్ శశి కుమార్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అపోలో విద్యార్థుల 'వైట్ కోట్స్' వేడుక




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్)లో ఎంబీబీఎస్ 2025 బ్యాచ్ విద్యార్థులకు వైట్ కోట్స్ అందజేశారు. ఈ వేడుకను జూబ్లీహిల్స్లో ఉన్న రావినారాయణ రెడ్డి ఆడిటోరియం లో నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథి విచ్చేసిన అపోలో ఆసుపత్రుల ప్రొఫెసర్, సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కేజే రెడ్డి విద్యార్థులకు వైట్ కోట్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులు వైద్య వృత్తి నైతికత, సేవా భావానికి ప్రతీకగా ప్రమాణం చేశారు. సమాజ సేవ, రోగి సంక్షేమం, నైతిక విలువలు పాటిస్తామని ప్రతిజ్ఞ తెలిపారు. వైద్య విద్యలో అడుగుపెడుతున్న విద్యార్థుల జీవితంలో వైట్ కోట్ వేడుక ఒక ప్రత్యేక ఘట్టంగా చెప్పవచ్చు. ఇది వైద్యాన్ని ఒక సేవా ధర్మంగా, ఒక నైతిక బాధ్యతగా స్వీకరిస్తున్నామనే సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుంది.
అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ 2025 బ్యాచ్కు చెందిన నూట యాభై మంది విద్యార్థులను అధ్యాపకులు వైద్య సమాజంలోకి సాదరంగా ఆహ్వానించారు. అధ్యాపకుల సమక్షంలో వైట్ కోట్స్ ధరిస్తూ వైద్య వృత్తిలో తొలి అడుగు వేశారు. ఈ కార్యక్రమంలో అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ %ద% రీసెర్చ్ సీఓఓ అపర్ణ రెడ్డి, డీన్ డాక్టర్ కే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# 9న నగరంలో ఛాయాన్ - 2025 నిర్వహణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కుల, మతాలకు అతీతంగా జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం కల్పించడమే లక్ష్యంగా ఛాయాన్ నెట్వర్క్ పనిచేస్తుందని కుల నిర్మూలన సంఘం అధ్యక్షుడు ఎండి. వహీద్ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో పని చేస్తున్న వివిధ సంఘాల నెట్వర్క్ సమూహమే ఛాయన్ అని తెలిపారు. శుక్రవారం కుల నిర్మూలన సంఘం, మానవ వికాస వేదిక, జనవిజ్ఞాన వేదిక, కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం మరియు మూఢనమ్మకాల నిర్మూలన సంఘాల ప్రతినిధులు హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9న బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ర్యాలీ ఫర్ రైట్ టు చూస్ పేరిట ఉదయం ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి సుందరయ్య విజ్ఞాన భవన్ వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. కాన్ఫరెన్స్ ప్రతి సంవత్సరం ఒక్కో రాష్ట్రంలో జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా వివాహములో తమకు నచ్చిన భాగస్వామినీ ఎన్నుకున్న వారికి మద్దతు ఇవ్వడం , ప్రోత్సాహక పథకాలు , ప్రొటెక్షన్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద వాదించేందుకు ప్రెషర్ గ్రూపు ఏర్పాటు, దురహంకార హత్యలు ,బలవంతపు వివాహాలపై సత్యాన్ని




సాధించడంలో సహకరించడం, ఫ్యాక్ట్ ఫైండింగ్ నివేదికలు, ప్రాథమిక డేటాలను చర్చించడం జరుగుతుందని అన్నారు. దాదాపు 200 జంటలు వరకు పాల్గొని ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరవుతున్నట్లుగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్ ఆసిఫ్ ఇక్బాల్, కె.వి.ఎస్ ప్రెసిడెంట్ స్కైలాబ్ బాబు, సూర్యనారాయణ, స్వరాజ్యలక్ష్మి, ఎస్ కే రఫీ, లక్ష్మీ , సుబ్బారావు, ఈశ్వర్ లింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం పోస్టర్ ను నిర్వాహకులు ఆవిష్కరించారు

## నగర వ్యాప్తంగా విస్తరిస్తున్న ఆదూరి గ్రూప్!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఆదూరి గ్రూప్ నగర వ్యాప్తం గా విస్తరి స్తుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటుంది. ఆదూరి గ్రూప్ చైర్మెన్ రావ ాంజనేయులు-కావ ాక్షి దంపతులు ఆధ్వర్యంలో ఆదూరి గ్రూప్ ప్రారంభించబడింది. కూకట్పల్లి, ఎల్బీనగర్ తో పాటు తాజాగా మాదాపూర్లో తమ బ్రాంచ్ ప్రారంభించామని త్వరలో నగర వ్యాప్తంగా తమ సంస్థ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సొంతి కలలను నిజం చేసేందుకు విస్తరింస్తుందని చిక్కడపల్లిలో చైర్మెన్ రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు ఆదూరి వెయింట్స్, ఆదూరి ఫైస్ -2రంగాల్లో ఆదూరి గ్రూప్ ప్రవేశిస్తుందని తెలిపారు. సీనియర్ డైరెక్టర్ బాలరాజు, డైరెక్టర్ మల్లికార్జున రామకృష్ణ,మార్కటింగ్ టీమ్ కొత్త బ్రాంచి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.డైరెక్టర్ మల్లికార్జున రామకృష్ణ మాట్లాడుతూ మాదాపూర్ బ్రాంచ్ సంస్థ విజయానికి ఓ మైలు రాయిలాంటిదని , నగరంలోని అన్ని బ్రాంచీలు ప్రజలకు చేరువయ్యాయని అన్నారు నగరంలోనే గాక ఏపీలో విశాఖపట్నం(ఈనెల 9న), విజయవాడ(ఈనెల 10న)సంస్థ బ్రాంచీలు ,సేవలు, కొత్త రంగాల్లోనూ విస్తరిస్తుందని డైరెక్టర్ మల్లికార్జున రామకృష్ణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నిజాలకు దూరంగా కవుల లోకం!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : కవులు వేరు. వారి సాహిత్యం వేరా?మరి కవిత్వంలో కన్పించే ఆదర్శాలు,జీవితం నిజంలో ఎక్కడా కన్పించదు. మరి ఎందుకు ఈ కవులు రాస్తున్నారు.. అబద్దాలు చెబుతున్నారు.ప్రజలకు దూరం అవుతున్నారు? –అంటూ కవి 'ఆర్ద్ర' తన అభిప్రాయాలను మేజర్న్యూస్తో పంచుకున్నారు....కవులేమిటి ప్రతిదీ తెగ పొగిడేస్తారు...ఉత్ప్రేక్ష! ఉన్నది ఉన్నట్లు చెప్పరా?!అంతరంగాలతో పనేమిటి వీరికి?తెర వెనుక లోతుల్ని చెబుతారు!ముఖాముఖి కన్పిస్తున్నప్పుడు కన్పించనిది వీరికెలా కన్పిస్తుంది!పక్కోడే మనకు శతృవు..వీరికి లోకమంతా స్నేహమే ఎలా?అక్షరాల్లో కన్పించే ప్రేమ.మరి వారి జీవితాల్లో చూపరేమిటి..వైవిధ్యం?!కన్పించేది ఒక్కటే ఐతే ఇన్ని వ్యాఖ్యానాలెందుకు?సముద్రంలో ఈదడం దేనికి?పొగమంచు పట్టినప్పుడు ఎదుటి దృశ్యమే కన్పించదు,మరి కవులేమిటి మొత్తంగా జీవితాన్నే చెప్పేస్తారు!!ఇంట్లో గొడవ ల్నే తీర్చలేం..ప్రపంచ యుద్ధాల్లో పరిష్కారాలు చెప్పి శాంతి జపం వల్లెవేస్తారు కవులు!!. మనసులో ఉన్నదంతా చెప్పేస్తారా?మరి భౌతికం!?ఎవరికి లేని బాధ కవులకెందుకు?ఈ లోకంలో ఎక్కడా కన్పించని వినిపించని మనుషులే వీరు!అన్నింటిని విచిత్రంగా చూసే బాలల్లా వుంటారే వీరు!విశ్వాన్ని చుట్టివచ్చిన ఆధునిక రుషులా వీరు!? లౌక్యాన్ని, అలౌక్యాన్ని కలిపేశారు..వికటకవులా వీరు!భ్రమల్లో విహరించేది కవులా? మనమా?నిజాలకు దూరంగా కవుల లోకం!!!!

## బాలల కేరింతల మధ్య విజ్ఞానకేంద్రంలో బాలోత్సవం!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : తెలంగాణ బాలోత్సవం (5వ పిల్లల జాతర)వేడుక 2రోజుల పాటు బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బాలల ఆటాపాటలు కేకలతో హోరెత్తింది.ఎస్వీకే బాలతో ఉర్రూతలూగింది. బాలలకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేసారు.నగరంలోని పలు పాఠశాలలు ముఖ్యంగా ముషీరాబాద్, అంబర్పేట పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.పేరెంట్స్,టీచర్స్ బాలల వెంట వచ్చారు. వ్యాసరచన భక్తిగీతాలు, సంప్రదాయ జానపద, ఆధునిక నృత్యాల పోటీలు పెద్ద సంఖ్యలో బాలలు పాల్గొన్నారు. ఎస్వీకే అన్ని వేదికలపై ఈ పోటీలు జరిగాయి. బాలోత్సవ కమిటీ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ కొండాపూర్ క్యాంపస్లో బి.ఎస్.సి. యానిమేషన్ అండ్ గేమింగ్ విద్యార్థులు నిర్వహించిన రెండు రోజుల ఆర్ట్ అండ్ టెక్నాలజీ ప్రదర్శన "ఆర్టోరియా 2025" కళాభిమానులను ఆకట్టుకుంది. డిజిటల్ ఆర్ట్, గేమ్ ప్రోటోటైప్స్, ఇంటరాక్టివ్ మీడియా ఇన్స్టాలేషన్లు, అకడమిక్ ప్రాజెక్టులతో ప్రదర్శన ప్రాంగణం సృజనాత్మకతతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి గ్రీన్ గోల్డ్ యానిమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి వినయ్ తివారి (లీడ్ ఎన్విరాన్మెంట్ అసెట్స్), తీర్థదీప్ ఘోష్ (క్రియేటివ్ డైరెక్టర్) ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థుల ప్రదర్శనలను వీక్షించి, కొత్త ఆలోచనలతో కూడిన ప్రాజెక్టులకు అభినందనలు తెలిపారు. కళ, సాంకేతికత కలయిక భవిష్యత్తు అవకాశాలను విస్తరించనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజి. కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ, "ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలను రేకెత్తిస్తాయి. మా లక్ష్యం విద్యార్థులు కేవలం నేర్చుకోవడం కాకుండా, సృజనాత్మకంగా ఆలోచించి, టెక్నాలజీని కళగా మలచడం," అన్నారు. ప్రదర్శనలో ఫేస్ ఆర్ట్ కియోస్క్లు, క్రాఫ్ట్ ఇన్స్టాలేషన్లు, ఏఐ ఇన్నోవేషన్ కార్నర్ వంటి ప్రత్యేక ఆకర్షణలు విద్యార్థులు రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని డీన్ డాక్టర్ ఆనంద్ బేతాపూడి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం సమన్వయంతో నిర్వహించారు. కేఎల్హెచ్ జీబీఎస్ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు సంవత్సరమంతా ఇన్నోవేషన్ ఫోరమ్లు, ప్రదర్శనలు, నిపుణుల చర్చలు నిర్వహిస్తూ సమగ్ర విద్యా వాతావరణాన్ని కల్పిస్తోంది. "ఆర్టోరియా 2025" ఆ దిశగా మరో విజయవంతమైన అడుగుగా నిలిచింది.

**IN THE COURT OF THE HON'BLE VIIJUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT:HYDERABAD**
OS. No. 4381of 2025
BETWEEN:
1.Narsupalli Pradeep Kumar
2. Kanukurti Vijayalakshmi
...Plaintiffs
And
1. Mandal Revenue Officer, Golconda
2. All Concerned ...Defendants
NOTICE/ SUMMONS
Whereas the Plaintiffs, (1).Narsupalli Pradeep Kumar; (2). Kanukurti Vijayalakshmi, have filed a suit to Declare the Plaintiffs as Legal Heirs of Late N Apparao,before the Hon'ble VIIJunior Civil Judge, City Civil Court at Hyderabad and the Hon'ble Court was pleased to order for paper publication to All concerned. Therefore All concerned & MRO Golconda, are hereby summoned to appear before the Hon'ble VIIJunior Civil Judge Court, City Civil Court at Hyderabad, in person or through an advocate on 17.11.2025 at 10.30 AM and you are hereby further directed to file your objections/claims, if any and to produce relevant documents in support of such claims/ objections, otherwise the above matter will be heard and determined on merits in your absence.
Place: Hyderabad
Date:
(BY ORDER OF THE HON'BLE COURT)
D. Narendar Naik,
Advocates for Plaintiff
Hyderabad, Telangana- 500034
Mob:8520979445

# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు..

సైబరాబాద్‌లో వందేమాతర గీతాలాపన





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో వందే మాతరం గేయాలాపన చేశారు. సైబరాబాద్ సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ జె.ఎస్.కె. షమీర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్, సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.పోలీస్ సిబ్బంది "వందేమాతరం" గీతాన్ని ఆలపించి, జాతీయ గీతానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో ఈ గీతం ప్రేరణగా నిలిచిన విధానాన్ని, దేశ ఐక్యతను బలోపేతం చేసే స్ఫూర్తిని సీనియర్ అధికారులు సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏసీపీ అరుణ్, లా అండ్ ఆర్డర్ సిబ్బంది, ఆర్ఐలు శేఖర్, వెంకటరమణ, అనిల్ కుమార్, ఆర్ఎస్ఐ మరియు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ మహేశ్వరం మండలం మాజీ అధ్యక్షుడు ఆనేగౌని ఆంజనేయులు గౌడ్ కుమార్తె శ్రావణి వివాహం అభినయ్ గౌడ్ తో శుక్రవారం శంషాబాద్ లోని క్లాసిక్ కన్వెన్షన్ త్రీ లో అంగరంగ వైభవంగా జరిగింది. వీరి వివాహానికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## 16న జాతీయస్థాయి స్ఫూర్తి బాలల ప్రతిభోత్సవము




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 16న స్ఫూర్తి మ్యూజిక్ , డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి స్ఫూర్తి బాలల ప్రతిభోత్సవము నిర్వహిస్తున్నామని డైరెక్టర్, కొరియోగ్రాఫర్ ఈ . సూర్యతేజ సుబ్రాంతు మాస్టర్ పేర్కొన్నారు. శుక్రవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ కృష్ణాది శేషు, కూచిపూడి డాన్సర్ డాక్టర్ ప్రతిభ రాజ్ గౌడ్ ,యోగా గురువు డాక్టర్ కోటేశ్వరరావు, అడ్వైజర్ పవన్ కుమార్ లతో కలిసి ఆయన మాట్లాడారు. బషీర్బాగ్, సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం మొదటి అంతస్తులో సాయంత్రం 6 గంటలకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగీతం (లలిత గీతాలు, కీర్తనలు, దేశభక్తి గేయాలు, జానపద మరియు సినిమా పాటలు) నృత్యం ( కూచిపూడి, డ్యూయెట్, డబుల్స్ మరియు గ్రూప్స్, మిమిక్రీ, మ్యాజిక్, ఏకపాత్రాభినయం, కరాటే కుంగ్ ఫు) మొదలగు కళల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు వారిని ప్రోత్సహించాలనే సదుద్దేశం తో నిర్వహిస్తున్నట్లుగా చెప్పారు. ఆయా కళల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బాల, బాలికలకు సర్టిఫికెట్, గోల్డ్ మెడల్, మెమెంటో ఇవ్వనున్నట్లుగా తెలిపారు. పోటీలలో పాల్గొనదలిచిన 4 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వయసు గల బాల, బాలికలు 12 లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. 78 93940600ను పేర్ల నమోదు కోసం సంప్రదించాలని సుబ్రాంతు మాస్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాలల ప్రతిబోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు.

## 40 లక్షలతో చేపట్టే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ లో జి.హెచ్.ఎం.సి నిధులు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ
త్వరలోనే ప్రజలందరికి ఉపయోగపడేలాగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. చంపపేట్ డివిజన్ ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని, ఈ యొక్క కమ్యూనిటీ హాలు భవన నిర్మాణం అద్భుతంగా చేపడతామని అన్నారు. త్వరలోనే చంపాపేట్ డివిజన్ పరిధిలో మిగిలి ఉన్న సిసి రోడ్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. డివిజన్ లో అన్ని కాలనీ లలో బస్తీలలో కమ్యూనిటీ హాల్ లను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కాలనీ సభ్యులు ఎం.సురేందర్ రెడ్డి, కే వెంకట్ రెడ్డి, సి.హెచ్ కృష్ణారెడ్డి, కే.రాము, భాస్కర్ రెడ్డి, బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మహేశ్వర్ రెడ్డి, మున్నారెడ్డి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, సాయి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ జాతీయ అధ్యక్షునిగా ఎంపికైన డా. టి సుబ్రహ్మణ్యేశ్వర రావు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ జాతీయ అధ్యక్షునిగా డా. టి సుబ్రహ్మణ్యేశ్వర రావు, మెడికల్ డైరెక్టర్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఎన్నికయ్యారు. గోవా లో అక్టోబర్ 17-19 లో జరిగిన ఐఏసో జాతీయ కాన్ఫరెన్స్ లో జరిగిన ఎన్నికలలో డా. టి యస్ రావు జాతీయ అధ్యక్షునిగా ఎంపికై ఇటీవల భాధ్యతలు స్వీకరించారు. భారతదేశం నలుమూలల నుండి విచ్చేసిన సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్టుల సమక్షంలో గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ఈ ప్రకటన చేశారు. ఆయన ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డా టియస్ రావు కు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది నేడు హాస్పిటల్ ఆవరణలో ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముందుగా డా. కె కృష్ణయ్య, సీఈఓ మాట్లాడుతూ డా. సుబ్రహ్మణ్యేశ్వర రావు అత్యంత నైపుణ్యం కలిగిన శస్త్ర చికిత్స నిపుణుడని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో ట్రస్టు బోర్డు ప్రతినిధిగా జె యస్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ గత 16 సంవత్సరములుగా హాస్పిటల్ ను ఈ స్థాయికి తీసుకొని రావడంలో డా. టి యస్ రావు కృషి ఎంతో ఉందన్నారు. . చివరగా సన్మాన గ్రహితగా సమాధానమిస్తూ జీవితాన్ని ప్రారంభించిన తొలి రోజులలోనే ఎంతో ఆటుపోట్లు ఎదుర్కోవడం వలన తన ఆలోచనా దృక్పథంలో ఎంతో మార్పు ఏర్పడిందని అన్నారు. ఎటువంటి ఇబ్బందులు, విమర్శలు ఎదురైనా తట్టుకొని ముందుకు సాగడం అలవాటైందని అంతే గాకుండా అందరితో కలసి పని చేయడం అనేది అలవర్చుకొన్నానని చెబుతూ దీని కారణంగా లక్ష్యాలను సాధించే దిశగా సాగడం సులభతరమైందని అన్నారు. 16 ఏళ్ల క్రింద హాస్పిటల్ లో చేరినప్పటి నుండి సహచర వైద్యులు, ట్రస్టు బోర్డు యాజమాన్యం ఇచ్చిన సహకారం మరువలేనని అంటూ సంస్థలో చేరి ఇన్ని సంవత్సరములు గడిచాయా అన్న రీతిలో ఒత్తిడి లేని విధంగా జీవనం సాగిపోవడం సంతోషకరమైన విషయమన్నారు.

## గణితం, గణాంకాలలో మదన్ కుమార్‌కు పీహెచ్డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఆర్. మదన్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. సాగదీసిన షీట్ పై మాగ్నెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్ డీ) నాన్-న్యూటోనియన్ నానోఫ్లూయిడ్ ప్రవాహంలో ఉష్ణ బదిలీ లక్షణంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాసరాజు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మదన్ కుమార్ అయస్కాంత, పోరస్ మీడియా ప్రభావాల కింద నానోఫ్లూయిడ్ డైనమిక్స్ యొక్క అధునాతన నమూనాలపై అధ్యయనం చేసినట్టు తెలియజేశారు. అది క్రాస్-డిఫ్యూజన్ ప్రభావాలు, జిగట దుర్వినియోగం, క్రియాశీలత శక్తి, ఉష్ణ వికిరణం, రసాయన ప్రతిచర్యలను పరిశీలిస్తుందన్నారు. బలమైన సంఖ్యా పద్ధతులను ఉపయోగించి సాగదీసిన షీట్ లపై ద్రవం-ఉష్ణ పరస్పర చర్యలపై కొత్త అంతర్దృష్టులను పొందడానికి జెఫ్రీ, విలియమ్సన్ ద్రవ ప్రవాహ నమూనాలను ఉపయోగిస్తుందని తెలిపారు. ఈ పరిశోధనా ఫలితాలు బయోమెడికల్ ఇంజనీరింగ్, మైక్రోఫ్లూయిడిక్స్, నానోటెక్నాలజీ, ఎనర్జీ స్టోరేజ్, ఆప్టికల్ పరికరాలు, స్మార్ట్ మెటీరియల్స్ లో ఉపయోగించగల అవకాశాలు కలిగి ఉన్నట్టు వివరించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వారసుడొచ్చాడు!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్‌నేత రోహిత్-వైష్ణవి దంపతులు తమ వారసుడు'మాన్విత్'21వ రోజు డోలారోహణ కార్యక్రమాన్ని నీరాకేఫ్‌లో నిర్వహించారు.హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ తెలంగాణ రాష్ట్ర తొలి చైర్‌పర్సన్ కే.ప్రసన్నా-రామ్మూర్తి దంపతుల కుమారుడు బీఆర్ఎస్ యువనేత రోహిత్.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నేతలు, గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబు మాన్విత్‌కు దీవెనలు అందించారు! ఈ కార్యక్రమాన్ని వేడుకను ప్రసన్నారామ్మూర్తి, రాంబాయి రవికుమార్ నిర్వహించారు.

# కెసిఆర్ కుటుంబ పాలనపై విజయశాంతి ఆగ్రహం








జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ విజయశాంతి (రాములమ్మ), రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు, ఎమ్మెల్యే రామచందర్ నాయక్, మందుల సామేలు, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్, బాబా ఫసియుద్దీన్ ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ: తెలంగాణ కోసం ప్రాణాలు పెట్టిన ప్రజల్ని మోసం చేసింది బీఆర్ఎస్. కెసిఆర్ పాలన అనేది కుటుంబ పాలన మాత్రమే. పదేళ్లపాటు తెలంగాణ ప్రజలను పీల్చి పీక్కుతిన్న పాలన అది. వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల బాట పట్టించారు. అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారు."
రాములమ్మ తీవ్రంగా ఆగ్రహిస్తూ: "ఇంత నిబద్ధతతో పనిచేసే యువ నాయకుడు నవీన్ యాదవ్ ను దొంగ, రౌడీ అని అంటున్నారు. ఈ దేశంలో దొంగలు, మోసగాళ్లు ఎవరు? ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ ను భయపడి, ప్రజల తీర్పును భయపడి ఇలా నిందలు వేస్తున్నారు" అని విమర్శించారు నవంబర్ 11 కీలకం, విజయశాంతి పిలుపునిస్తూ: "జూబ్లీహిల్స్ ప్రజలు ఈసారి అన్యాయానికి ముగింపు పలికే సమయం ఇది. నవంబర్ 11న చేతి గుర్తుపై ఓటు వేసి, యువనాయకుడు నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపండి. అభివృద్ధి, గౌరవం, భవిష్యత్ మీ చేతుల్లో ఉంది" అని అన్నారు. సమావేశ ప్రాంగణంలో స్థానిక ప్రజల నుంచి నవీన్ యాదవ్ కు పెద్ద ఎత్తున మద్దతు, నినాదాలు, ఉత్సాహం వెల్లివిరిసింది.

# మహమూద్ అలీతో కలిసి షేక్ పేటలో ప్రచారం చేసిన మాగంటి సునీత గోపినాథ్






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ షేక్ పేట్ డివిజన్ లో పారామౌంట్ కాలనీ గేట్ నెంబర్ వన్ వద్ద మాజీ డిప్యూటీ సీఎం మహమ్మద్ అలీ తో కలిసి ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి జూబ్లీహిల్స్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరవేసే విధంగా సహకరించాలని కోరారు. అనంతరం గుల్షన్ కాలనీ, మినీ గుల్షన్ కాలనీ లలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మోయిద్ ఖాన్, అబ్దుల్ కలీం, పార్టీ సీనియర్ నాయకురాలు పాల్వాయి స్రవంతి గారు, కాచిగూడ కంటెస్టెడ్ కార్పొరేటర్ డాక్టర్ శిరీష, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తన డాక్టరేట్ తల్లిదండ్రులకే అంకితం - డా. లతా



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కరీంనగర్ ఉస్మాన్ పురకు చెందిన స్వీపర్ కూతురు చుక్క లతకు ఓయూ నుంచి డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో " రీసెర్చ్ స్కాలర్స్ ఆస్పిరేషన్స్, జాబ్ అపోర్చునిటీస్ అండ్ ఎడ్యుకేషనల్ వేస్టేజీ- ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ యూనివర్సిటీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై ఆమె పరిశోధన పూర్తి చేసినందుకు గాను చుక్కలతకు డాక్టరేటు లభించింది. కరీంనగర్ ఉస్మాన్ పురకు చెందిన

## - స్వీపర్ కూతురు చుక్క లతకు ఓయూ నుంచి డాక్టరేట్

స్వీపర్ చుక్క నరసయ్య పోచమ్మ , దంపతుల కూతురు లత. తల్లి గర్భంలో ఉండగానే లత తండ్రి నరసయ్య మరణించగా తల్లి పోచమ్మ స్వీపర్ గా పనిచేస్తూ లతను చదివించింది. తన తల్లి ఆశయంతో పాటు తన ఆకాంక్షల మేరకు చుక్క లత చిన్ననాటి నుంచి ఇష్టంతో కష్టపడి చదువుతూ నాలుగు పీజీ కోర్సులతోపాటు ఒక బిఈడి కోర్సును పూర్తి చేసి ఓయూ సోషియాలజీ విభాగం నుంచి పీహెచ్డీ కోర్సును కూడా పూర్తిచేసి డాక్టరేట్ ను సాధించింది. పీహెచ్డీ కోర్స్ చేస్తున్న క్రమంలోనే తన తల్లి క్యాన్సర్ బారిన పడి మరణించింది. అయినప్పటికీ అధైర్య పడకుండా మొక్కవోని దీక్షతో పరిశోధన పూర్తిచేసి చుక్క లత డాక్టరేట్ ను పొందింది. తన పరిశోధనకు సహకరించిన ఓయూ సోషియాలజీ విభాగం అధ్యాపకులు, ఇతర మిత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తన డాక్టరేట్ ను తల్లిదండ్రులైన చుక్క నరసయ్య పోచమ్మలకు అంకితం ఇస్తున్నట్లు లత తెలిపారు.

# సమ్మోహనం!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఎస్వీకే లో జరిగిన బాలోత్సవం లో కాకతీయ స్కూల్ స్టూడెంట్స్ చేసిన డాన్స్ సమ్మోహన పరిచింది. జర్నలిస్ట్ జహంగీర్ లాస్య దంపతుల చిన్నారి ఎం. సాహృతిక ఈ డాన్స్ లో పాల్గొని ప్రతిభ చూపింది!!

# శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి ఈడీ





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సిడీఏంఏ నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ప్రసంగించిన జల మండలి ఈడీ మయాంక్ మిట్టల్.. హైదరాబాద్ నగరంలో అమలు అవుతున్న నీటి సరఫరా, సీవరేజ్ నిర్వహణ వ్యవస్థలపై శిక్షణార్థులకు అవగాహన కలిగించే విలువైన సదస్సును నిర్వహించారు.క్రొత్తగా నియమితులైన గ్రేడ్-%××% అధికారులకు (గ్రూప్-I మరియు గ్రూప్-II) సామర్థ్య వృద్ధి శిక్షణ కార్యక్రమం ను సి డి ఎం ఏ ఆధ్వర్యంలో 27 అక్టోబర్ 2025 నుండి 17 నవంబర్ 2025 వరకు నిర్వహిస్తోంది.ఈ శిక్షణ కార్యక్రమం మున్సిపల్ పరిపాలనలో ముఖ్యమైన రంగాలైన న్యాయ మరియు పరిపాలనా విధానాలు, పారిశుధ్యం, నీటి సరఫరా, సీవరేజ్ నిర్వహణ, టౌన్ ప్లానింగ్, అకౌంట్స్ తదితర కీలక అంశాలపై అధికారుల అవగాహనతో పాటు నైపుణ్యాలను పెంపొందించడానికి రూపకల్పన చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు ఈడీ, ( ఎన్వు ఐఎం %డ% ఆర్డిఎంఏ ), లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ ( ఎన్వు ఐఎం )లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో సామూహిక వందే మాతరం గీతాలాపన





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జలమండలి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం అధికారులు, సిబ్బంది వందేమాతర గీతం ఆలపించారు. ఈ కార్యక్రమానికి జలమండలి పర్సనల్ డైరెక్టర్ మహ్మూద్ అబ్దుల్ ఖాదర్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్,ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి హాజరై.. వందే మాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్, రాజోలు లో**
F.D I A . N0. 3 /2024
O.S. 192 /2017

బిట్వీన్:
దొండపాటి అనిత ...పిటీషనర్
మరియు
మంద అరుణ ...రెస్పాన్ డెంట్
To
**మంద అరుణ** w/o **నాగయ్య, హిందూ, గృహిణి, వయస్సు 49 సంవత్సరాలు,** D.No. 4-53/12, **స్ట్రీట్ నెం. 6, ఉప్పల్ , రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రము రెస్పాన్‌డెంట్**

రాజోలు జూనియర్ సివిలు జడ్జి కోర్ట్ వారు O.S. 192/2017 నందు జారీ చేసిన తీర్పు ప్రకారం షెడ్యూల్ ఆస్తిని 2 భాగములుగా చేసి అందు ఒక భాగము హద్దులు, కొలతలు ప్రకారం పిటీషనర్‌కు అప్ప చెప్పవసినదిగా ఫైనల్ డిక్రీ పిటీషను 3/2024 దాఖలు చేసి, కోర్ట్ కమీషనర్‌ను నియమించమని కోరి యున్నారు. మరియు సదరు పిటీషను పై రెస్పాన్‌డెంట్ అయిన మీకు ఎన్ని సార్లు నోటీసు పంపినప్పటికీ ఉద్దేశ పూర్వకంగా తీసుకొనని కారణంగా కోర్ట్ ఆర్డర్ ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు జారీ చెయడమైనది.

కాబట్టి ది 08-12-2025 తేదీ పగలు గం. 10.30.నిమిషములకు పై కోర్ట్ వారి ఎదుట స్వయముగా గాని , అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానింతు రని ఇందు మూలముగా తెలియ చేయడ మైనది.
రాజోలు
09 -11-2025
**పమ్మి ఎడ్విన్ మైఖేల్**
పిటీషనర్ తరపు అడ్వకేట్
Cell 9908891334

# మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న కె.ఎస్ రత్నం

## –ట్రాక్టర్ డ్రైవర్‌ను జడ్పీచైర్మెన్ చేసింది పట్లోళ్ల కుటుంబమే : మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 7): ట్రాక్టర్ డ్రైవర్‌గా ఉన్న కె.ఎస్ రత్నంను జడ్పీచైర్మెన్ చేసింది పట్లోళ్ల కుటుంబమేనని, పట్లోళ్ల కుటుంబాన్ని విమర్శించేస్థాయి నీది కాదని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు ధ్వజమెత్తారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....3సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఓడిపోయిన కె.ఎస్ రత్నం మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, ఆయన జడ్పీచైర్మెన్‌గా ఉన్నప్పుడు రోడ్లన్ని దారుణంగా ఉన్నాయన్నారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రోడ్లు బాగుంటే ప్రమాదాలు జరుగుతాయని మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. బీఆర్ఎస్ ఎంపీగా ఉండి రోడ్డు మంజూరు చేయించింది తానే అని చెప్పుకుంటున్న ఆయన రోడ్డు కాలయాపన కావడానికి కూడా ఆయనే కారణమన్నారు. కె.ఎస్ రత్నం స్థాయిని మించి మాట్లాడుతున్నారని, ఆయన ఈ స్థాయిలో ఉండడానికి పట్లోళ్ల కుటుంబమే కారణమన్నారు.స్థాయిని మించి మాట్లాడోద్దని హితవు పలికారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య 12ఏళ్ల నుంచి చేవెళ్ల ప్రజలకు చేసిందేమిలేదని, నియోజకవర్గంలోని రోడ్లన్ని అధ్వానంగా మారాయన్నారు. ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో అర్థం కావడం లేదని, బీఆర్ఎస్ అంటూ చెప్పుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయంలోనే హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిని మంజూరై భూసేకరణ జరిగి భూబాధితులకు డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. విస్తరణ పనులు జరిగే సమయంలో ఎన్నికలు రావడంతో ఆలస్యం జరిగిందన్నారు. సీఎం, స్పీకర్ ఈ దారిలోనే వెళ్తారని, సీఎం అనుకుంటే 6 నెలల్లో రోడ్డు పూర్తి చేయోచ్చన్నారు. ప్రమాద బాధిత కుటుంబాలకు సాయం చేయాలే తప్పా శవ రాజకీయాలు మానుకోవాలని సూచించారు. మృతుల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, నాయకులు ప్రభాకర్, రామాగౌడ్, ఎల్లయ్య, మాణిక్యరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# మైసిగండి మైసమ్మ గుడిలో ఘనంగా సహస్ర చండీయాగం





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ, శివాలయ, రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 10వరకు కొనసాగే ఉత్సవాలలో భాగంగా శుక్ర వారం ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్య నిర్వాహణాధికారిణి స్నేహలతల అధ్వర్యంలో అమ్మవారికి సహస్ర ఛండీ యాగాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండే కాకుండ సమీప జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివ చ్చారు. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.పి జ్యోతి, ఉత్సవ నిర్వాహకులు అరుణ్‌నాయక్, భాస్కర్ నాయక్, ఆలయ అర్చక, ఉద్యోగులు మాధారం యాదగిరిగౌడ్, బి. చంద్రయ్య, బీచ్యనాయక్, భాను ప్రకాష్, వెంక టర మణ, కృష్ణ , శ్రీనివాస్, రాములు వివిధ ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గేయం స్పూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## జాతిని జాగృతం చేసిన గీతం వందేమాతరం





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్07) స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసి సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిన గీతం వందేమాతరం అని అధికారులు, యూత్ సభ్యులు కొనియాడారు. శుక్రవారం వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలలో తో పాటు, బిజెపి ఆధ్వర్యంలో సామూహిక వందేమాతర గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని బంకింగ్ చంద్ర చటర్జీ 18 75లో రచించి 18 82లో ఆయన నవల ఆనందమఠంలో ఈ గీతం ప్రథమంగా ప్రచురించబడింది అని వారు కొనియాడారు. స్వాతంత్ర సమరానికి ఈ గీతం ఆధ్యాత్మిక నినాదంగా మారిందని వారు చెప్పారు, 150 ఏళ్ల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వందేమాతరం పాటకు 150 సంవత్సరాలు పూర్తి కావడంతో దేశవ్యాప్తంగా ఘనమైన సంస్మరణ ఉత్సవాలు నిర్వహించబడ్డాయని వారు ఈ సందర్భంగా సామూహిక వందేమాతర ఆలాపనలలో పాల్గొన్నారు, దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, సాంస్కృతిక స్థలాలు, ప్రజలు ఒకేసారి వందేమాతరం గీతలాపన చేశారు. అదేవిధంగా ఆంగ్లేయుల బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందేందుకు జాతిని జాగృతం చేసి దేశాన్ని ఉద్యమ స్పూర్తితో నడిపించింది వందేమాతరం గీతం అని కొనియాడారు. కార్యక్రమాలలో ఎంపీడీవో కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎం ఈ ఓ పాండు,ఏఈ అభిషేక్, ఉపాధ్యాయులు జయసుధ, సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న లత, మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, ఇంచార్జ్ రమేష్, ఉపేందర్ రెడ్డి, అఫ్రోజ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, రమేష్ హాఫీజ, పార్వతమ్మ, నాయకులు శ్రీశైలం, లక్ష్మణ్, శ్రీకాంత్ సింగ్ రవి రాథోడ్ ,సభ్యులు యాదయ్య, గిరిందర్ రెడ్డి, మల్లేష్, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# సామూహికంగా ఆలపించిన జాతీయ గేయం వందేమాతరం



కందుకూరు,మేజర్‌న్యూస్ (నవంబర్ 07): భారత దేశ స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన రచయిత బంకించంద్ర చటర్జీ రచించిన‘ వందేమాతరం’ జాతీయ గేయానికి’ 150 ఏళ్లు నిండాయి. ఈసందర్భంగా శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తాహసీల్దార్ గోపాల్, ఎంపీడీపీ సరిత, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ఉదయం 10 గంటలకు సామూహికంగా ఆలపించారు. ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో వందేమాతరం గీతం ఆలపించారు.

# జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిదే ఘన విజయం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారానికి తరలివస్తున్న పార్టీ శ్రేణులు
- జూబ్లిహిల్స్ నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు పట్టం కట్టనున్నారు
- వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆ నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించనున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బికెఆర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఈసందర్భంగా ఏ కాలనీకి వెళ్ళినా అక్కడి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటువేసి నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని బాహాటంగా పేర్కొంటున్నారని, విపక్ష పార్టీల మాయమాటలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు విశ్వసించడం లేదని బికెఆర్ తెలిపారు. ఈనెల 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందినవారితో పాటు బడుగు, బలహీనవర్గాల ప్రజలంతా చేతిగుర్తుకు ఓటువేసి నవీన్‌యాదవ్ గెలుపుకు పాటుపడతారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, ఎల్.ఎన్.రెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# దాతల సహకారం అభినందనీయం

## ప్రధానోపాధ్యాయులు ఎం.దేవేందర్



కందుకూరు, మేజర్ న్యూస్(నవంబర్ 07): ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం అభి నం దనీయమని ప్రధా నోపా ధ్యాయులు ఎం. దేవేందర్ అన్నారు. మండలంలోని పులిమామిడి ప్రాథమిక పాఠశాలలో బోరుమోటర్ పాడైపోవడంతో మాజీ వార్డు సభ్యులు సిహెచ్ అంజయ్య తన సహకారంతో బోరు మోటర్ బాగు చేయించారు.దీనితో పాఠశాలకు సీసీ కెమెరాలు ఇప్పించడానికి కృషి చేస్తానని చెప్పడంతో పాఠశాల, విద్యార్థులు, తల్లిదండ్రుల తరపున అంజయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. మన బడిని మనం సంర క్షించుకుందాం, పాఠశాలలో వస్తువుల జాగ్రత్తగా ఉంచుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు.

# కాంగ్రెస్ అధికారాన్ని ఉపయోగించుకుంటుంది

▶▶ జూబ్లీహిల్స్ ఉప కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుంది ▶▶ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చారా

▶▶ ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయడం లేదు ▶▶ రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు తో కలిసి పాల్గొన్న సందర్భంగా అమె మాట్లాడుతూ ఎన్నికల ప్రకటన జరిగిన రోజే మజ్లిస్ పార్టీ ఒత్తిడి మేరకు మెహిదీపట్నంలో ఖబరస్థాన్ కోసం విలువైన ఆర్మీ స్థలాన్ని కేటాయించడం, ఎర్రగడ్డ కాలనీల మధ్య, బస్తీల మధ్య మరో స్థలాన్ని ఖబరస్థాన్‌కు ఇవ్వడం, ఇతర తాయిలాలతో ముస్లింలను బుజ్జగిస్తూ.. ఇతర వర్గాలను మాత్రం బెదిరిస్తోంది. వేల గజాల ఆర్మీ స్థలాన్ని, ప్రభుత్వ స్థలాన్ని ఖబరస్థాన్ కు ఇస్తారు. మరోవైపు బంజారాహిల్స్ లో పెద్దమ్మ గుడి కూలగొట్టి అమ్మవారి విగ్రహం మాయం చేస్తారు. ఆ గుడికి ఇవ్వడానికి ముందుకు రాని ప్రభుత్వం.. ఖబరస్థాన్ కోసం మాత్రం ఎకరాల కొద్ది భూములు ధారాదత్తం చేస్తారు. బీజేపీని విమర్శించడం ద్వారా అబద్ధాలు మాట్లాడటం ద్వారా మజ్లిస్ పార్టీ మెప్పు పొంది ఓట్లు రాబట్టుకోవాలని కుట్ర పన్నుతోంది. సన్న బియ్యం ఇవ్వడం మానేస్తామంటూ బెదిరింపులకు దిగడం సీఎం హెూదాలో మాట్లాడటం ఎంత వరకు సబబు? ఇది ఉపఎన్నికలో ఓడిపోతామనే ఫ్రస్టేషనా? లేక కాంగ్రెస్ మార్క్ రాజకీయమా? అని ప్రశ్నించారు.



కాంగ్రెస్ పార్టీ నిధులతో ఏమైనా బియ్యం ఇస్తున్నారా? దేశమంతా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకం. ప్రతి కేజీకి రూ.42 కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. సన్న బియ్యంపై 42 ఖర్చు పెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం 15 రూపాయలు మాత్రమే ఇస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 సబ్ గ్యారెంటీల అమలులో అట్టర్ ఫ్లాప్ అయినా.. సిగ్గు పడకుండా.. తిరిగి బరితెగించి ఓటర్లనే బెదిరిస్తున్నారు. మహిళలకు రూ.2 వేలు, స్కూటీలు, విద్యా భరోసా కార్డులు, 2 లక్షల ఉద్యోగాలు, పొదుపు సంఘాలకు రూ.5 లక్షలు, బీసీ సంక్షేమానికి లక్ష కోట్లు ఇవ్వకుండా.. అమల్లో ఉన్న పథకాలను రద్దు చేస్తామంటూ బెదిరిస్తున్నారంటే కాంగ్రెస్ నిజస్వరూపం ఏంటో అర్థం అవుతోందన్నారు. జూబ్లీహిల్స్ ఉపయోగ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## డా. ఎం. రామచందర్ జీకి విద్యాశాఖ సంచాలకుల ఘన సత్కారం

"విద్యార్థుల సృజనాత్మకత, భాషా నైపుణ్యాల పెంపులో విశిష్ట కృషికి గౌరవప్రద సత్కారం"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 07):తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ డా. ఈ. నవీన్ నికోలస్ ఐఏఎస్, విద్యారంగంలో విశిష్ట సేవలందించినందుకు డా. ఎం. రామచందర్ జీని ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ప్రశంసాపత్రం శాలువాతో ఘనంగా సత్కరించారు. డా. రామచందర్ జీ, తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ, కందిలి అనే విద్యార్థుల సృజనాత్మక రచనల సంకలనాన్ని మార్గనిర్దేశం చేస్తున్నారు.లిసృజనాత్మకతే విద్య యొక్క అసలు లక్ష్యం.. డా. నవీన్ నికోలస్‌లిఈ సందర్భంగా మాట్లాడుతూ..డా. రామచందర్ జీ లాంటి ఉపాధ్యాయులు విద్య యొక్క అసలైన లక్ష్యాన్ని వెలుగులోకి తెస్తున్నారు. వారు ప్రతి విద్యార్థిలో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, భావ వ్యక్తీకరణను మేల్కొలుపుతున్నారు. కథలు, కవితల ద్వారా తమ ఆలోచనలను వ్యక్తపరచడం నేర్చుకున్నప్పుడు విద్యార్థులు జీవితాన్ని లోతుగా అర్థం చేసుకుంటారు, అని అన్నారు. లికందిలి' %–% విద్యార్థుల ఆలోచనా వెలుగును రగిలించే దీపికలికందిలి పత్రిక విద్యార్థుల భాషా ప్రతిభను వెలికి తీస్తూ, విద్య, సాహిత్యం, భావనల సమ్మేళనంగా నిలుస్తుందని డా. రామచందర్ జీ తెలిపారు.కందిలి అనేది విద్య, సాహిత్యం, జీవితాల సమ్మేళనానికి ప్రతీక. అది విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఆలోచనా వెలుగును రగిలించే దీపికలా నిలుస్తోంది," అని ఆయన తెలిపారు.విద్యా రంగంలో నిబద్ధతకు ప్రతీకగా కార్యక్రమం ఈ సత్కారం విద్యా రంగంలో నిబద్ధత, సృజనాత్మకత, ప్రేరణకు ప్రతీకగా నిలిచిందని విద్యా వర్గాలు అభిప్రాయపడ్డాయని కొనియాడారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయమే లక్ష్యం



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 07):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని విజయం వైపు నడిపిం చేందుకు కాంగ్రెస్ శ్రేణులు దూకుడుగా రంగంలోకి దిగాయి. రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బి ఎం సి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ప్రజలను "చేయి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను మెజారిటీతో గెలిపించండి అని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం అని పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, పారదర్శకత, సేవాభావం కలిగిన నాయకుడు కావాలిని, నవీన్ యాదవ్ ఆ లక్షణాల సమాహారం ఉందన్నారు. చేయి గుర్తు ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది, అని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహంతో ప్రచారం ఉత్కంఠభరితంగా కొనసాగింది.కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సిద్ధేశ్వర చారి, గిరి ముదిరాజ్, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వందే మాతరం 150వ వార్షికోత్సవం



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 07):తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వందే మాతరం జాతీయ గీతం 150వ వార్షికోత్సవంను మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొని "వందే మాతరం" గీతాన్ని సమూహంగా ఆలపించారు.దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా కార్యక్రమంలో పాల్గొన్న వారు జాతీయ గీతం పాడుతూ దేశభక్తి పట్ల గౌరవాన్ని వ్యక్తం చేశారు.వందే మాతరం గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణగా నిలిచిందని, ఆ గీతం మన సాంస్కృతిక గర్వానికి ప్రతీక అని కమిషనర్ నాగమణి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజల్లో ఉత్సాహం,స్థానికులు, మహిళా సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకకు విశేషంగా స్పందించారు.

దేశభక్తి వాతావరణంలో కార్యక్రమం ముగిసిందిని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సంరెడ్డి నాగేందర్ రెడ్డి, వివిధ శాఖల సిబ్బంది, మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో నో సోషల్ మీడియా అవగాహనా కార్యక్రమం

"సోషల్ మీడియా ప్రభావంపై విద్యార్థుల్లో చైతన్యం"

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 07):నేటి యువతలో వేగంగా పెరుగుతున్న సోషల్ మీడియా వినియోగం వల్ల ఏర్పడుతున్న ప్రతికూల ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్, బండగ్ పేట్‌లో "నో సోషల్ మీడియా" అవగాహనా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సోషల్ మీడియా దుష్ప్రభావాలు, దాని వల్ల సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులపై సృజనాత్మకంగా నృత్య ప్రదర్శనల ద్వారా సందేశాత్మక అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.తల్లిదండ్రుల బాధ్యత కూడా ముఖ్యమే..అనిఈ సందర్భంగా లార్డ్స్ గ్రూప్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ..సోషల్ మీడియా సరైన విధంగా వినియోగిస్తే విద్యకు సహాయకం, కానీ అదుపు తప్పితే అది పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. తల్లిదండ్రులు పిల్లలపై సక్రమ పర్యవేక్షణతో బాధ్యత వహించాలి,అని సూచించారు.వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియా వినియోగంలో నియంత్రణ, సమయపాలన ఎంతో అవసరమని విద్యార్థులకు ప్రత్యేకంగా సూచించారు.విద్యార్థుల సృజనాత్మకతకు ప్రశంసలు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల టేబుల్ టెన్నిస్‌లో నారాయణ విద్యార్థికి 'గోల్డ్' మెడల్



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఎస్సార్ నగర్ నారాయణ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి జి.చరణ్ తేజ్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు.ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన 69వ అంతర్ జిల్లాల టేబుల్ టెన్నిస్ పోటీలలో చరణ్ తేజ్ తెలంగాణ స్టేట్ గోల్డ్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా నారాయణ కళాశాల కోఆర్డినేటర్ పి.సుబ్బారెడ్డి, డీన్ జి. శ్రీనివాస్ రెడ్డి, ఏజీఎం కే.బాలాజీలు చరణ్ తేజ్‌ను అభినందించారు.నవంబర్ 21 నుంచి 25 వరకు జమ్మూలో జరగబోయే అంతర్ రాష్ట్రాల పోటీలలో కూడా విజయం సాధించి కళాశాలకు పేరు తేవాలని వారు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## శభాష్ పిడికిటి గోపాల్ చౌదరి ప్రచారం

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: సోషల్ మీడియా వారియర్ కూకట్ పల్లి యోజకవర్గానికి చెందిన పిడికిటి గోపాల్ చౌదరి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నిర్వహిస్తున్న ప్రచారం శభాష్ అనిపించేలా కొనసాగుతోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఏజీ కాలనీలో అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి, అరవింద రెడ్డి, చలసాని నళినీకాంత్, రాజు ముదిరాజ్, కళ్యాణ్ ఇతర నాయకులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న యువత

–స్వంత డబ్బులతో రోడ్డుపై గుంతలు పూడ్చివేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 7)ః చేవెళ్ల మండలం చన్‌వెల్లి గ్రామ యువత మానవత్వం చాటుకున్నారు. గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయమై గ్రామ ప్రజలు పడుతున్న బాధలను చూసి చన్‌వెల్లి గ్రామ యువత మంచి మనస్సుతో రూ. 5వేల చొప్పున చందలు వేసుకొని మట్టితో గుంతలను పూడ్చారు. రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తరలించేందుకు గుంతలతో నిత్యం ఇబ్బందుతు పడుతున్నారు. పాఠశాలలకు, కళాశాలలకు, వివిధ వ్యాపారలకు వెళ్లే ప్రజలు ప్రతి రోజు నరకయాతన చూస్తున్నారు. రోడ్డును బాగు చేయాలని పలుమార్లు అధికారులను కలిసిన పట్టించుకోవడం, రోడ్డు మంజూరైందని కాంట్రాక్టర్ పనులు చేసేందుకు ముందుకురావడం లేదని అధికారులు చెబుతున్నారని యువత వాపోయారు. గ్రామంలోని ఏ ఒక్కరు గుంతలతో ఇబ్బందులు పడి ప్రమాదాలకు గురికాకూడదని యువత స్వంత డబ్బులతో మట్టిపోయించి గుంతలను పూడ్చారు. యువత చేసిన మంచి పనికి గ్రామస్తులు అభినందించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చన్‌వెల్లి గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని వేడుకున్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు

–వెల్స్పున్ ఆధ్వర్యంలో ఉపాధిపై అవగాహన కార్యక్రమం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 7)ః మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే వెల్స్పున్ ఫౌండేషన్ ఉద్దేశ్యమని వెల్స్పున్ ఫౌండేషన్ సీఎస్ఆర్ఎం హెడ్ కె.సురేఖ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ, షాబాద్ మండల పరిధిలోని మద్దూర్ గ్రామాల్లో వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అలీప్ సంస్థ సహకారంతో మహిళలకు ఎక్స్పోజర్ టూర్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 30మంది మహిళలు పాల్గొన్నారు. జూట్ బ్యాగ్స్ తయారీ ప్రింటింగ్, ఎంబ్రాయిడరీ, టైలరింగ్, స్టీమ్ ఐరన్ మిషన్, ఎలాస్టిక్, కైయూ మిషన్ యూనిట్లు, చేపల పెంపకం, చిక్కి, బిస్కెట్ తయారీ, డిగ్రే టేబుల్ కవర్లు, పేపర్ మరియు ఆకు ప్లేట్ల వంటి తయారీ విభాగాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళలకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పరిశ్రమల స్థాపన, యంత్రాల వినియోగం, స్వయం ఉపాధి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వెల్స్పున్ ఫౌండేషన్ మరిన్ని గ్రామాల మహిళలకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.

# ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం : ఎమ్మెల్సీ విజయశాంతి





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బోరబండలో ఎమ్మెల్సీ విజయశాంతి బోరబండ డివిజన్‌లో పర్యటించారు. విజయశాంతితో పాటు మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నవీన్ యాదవ్‌కు ఓటు వేసి కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌కు మద్దతు కోరిన సీఎం రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ అభివృద్ధిని, బీఆర్ఎస్-బీజేపీ పాలనతో పోల్చి ఓటు వేయాలని సూచన



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం రాష్ట్ర రాజధాని అభివృద్ధికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలతో విజ్ఞప్తి చేస్తూ ఆయన తెలిపారు:

కాంగ్రెస్ – అభివృద్ధి పునాది వేసింది

2004 నుంచి 2014 వరకు రాష్ట్రం–కేంద్రం రెండింటిలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండగా హైదరాబాద్ అభివృద్ధికి బలమైన పునాదులు వేశామని, అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్, మెట్రో, నాలెడ్జ్ సిటీలు, ఐటీ–ఫార్మా విస్తరణ%ొ% ఇవన్నీ కాంగ్రెస్ ప్రారంభించిన ప్రణాళికలు అని, ఐటీఐఆర్ ప్రాజెక్ట్ ను రద్దు చేసింది బీఆర్ఎస్–బీజేపీ అని పేర్కొన్నారు.

కుటుంబ పాలన – అప్పుల పాలన

కెసిఆర్ పాలన ప్రజల పాలన కాదు – కుటుంబ పాలనం. 8 లక్షల 11 వేల కోట్లు అప్పుల బరువు రాష్ట్రంపై మోపారు. ప్రగతి భవన్, కొత్త సచివాలయం, కమాండ్ కంట్రోల్%ఖశ్రీశ్రీ% ప్రజలకు ఉపయోగం లేని భవంతులు.కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు గోదావరిలో కలిపేశారని తెలిపారు. డ్రగ్స్ – నేరాలు – ప్రజాసమస్యల పట్ల నిర్లక్ష్యం

కేటీఆర్ పాలనలో నగరంలో గంజాయి, డ్రగ్స్ పెరిగాయి. మీ బావమరిది డ్రగ్స్ కేసులో పట్టుబడ్డాడు – ఇది నిజం కాదా?" అని సీఎం ప్రశ్నించారు.

హైదరాబాద్ అభివృద్ధి – కాంగ్రెస్ చేతనే సాధ్యం

మిగిలిన 1.5 సంవత్సరాల్లోనే 3 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చామని పేర్కొన్నారు. మెట్రో విస్తరణ, గోదావరి జలాలు, మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు సిద్ధం. డ్రై పోర్ట్, కొత్త ఎయిర్‌పోర్టులు, ఫార్మా మెగా పెట్టుబడులు రానున్నాయని తెలిపారు.

జూబ్లీహిల్స్ ఎన్నిక ఎందుకు కీలకం?

నగరాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రతినిధుల సహకారం అవసరం. అందుకే జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలవాలని, పేదలతో, యువతతో నిలబడే నాయకుడే నిజమైన నాయకుడు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు:

నవీన్ రౌడీ కాదుప్రజల రక్షకుడని సీఎం పేర్కొన్నారు. పిలుపు బీఆర్ఎస్ ను ఓడించండని, బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయ్యాలని, జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని, అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గీతం–రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్–జూపల్లి కృష్ణారావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వందేమాతరం గీతం ఆనాడు యావత్ భారతదేశాన్ని ఉధ్యమ స్ఫూర్తితో నడిపించిందని,వందేమాతరం గీతం పుట్టి 150 సంవత్సరాలు గడిచిందని,రాష్ట్ర ప్రజలందరికి వందేమాతరం గీతం శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సామూహిక ఆలాపనద్వారా మన జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనలో ఈ గీతం ఎంతో ఉపయోగపడుతుందని వారు చెప్పారు. బంకించంద్ర ఛటర్జీ రాసిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గన్‌ఫౌండ్రిలోని మహబూబీయా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతోకల్సి ఆయన ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాల్లో పాలు పంచుకునే అవకాశం మీకు దక్కిందని,విద్యాతోనే మంచి ఉజ్వల భవిష్యత్‌అని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి,తల్లిదండ్రుల కలలను నేరవేర్చాలని ఆయన సూచించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రసంగిస్తూ స్వాతంత్ర్య ఉధ్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తి అయ్యావని ఆయన చెప్పారు. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరునుంచి కన్యాకుమారివరకూ వందేమాతరం సమర నినాదంలా నిలిచిందన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం వందేమాతరం యావత్ దేశాన్ని ఉధ్యమ స్ఫూర్తితో నడిపించిందన్నారు. స్వతంత్ర్య సమమయోధులకు మనోబలాన్ని ఇచ్చిందని,సుజలా సుఫలాం మలయజ శీతలాం ఈ పదాలు వినగానే ప్రతి భారతీయుడి హృదయం దేశభక్తితో ఉప్పొంగుతుందన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో సమరయోధులకు ఊపిరిగా,స్వతంత్ర భారతంలో జాతీయ గేయంగా అజరామర కీర్తిని పొందిన వందేమాతరం ఓ అక్షర జ్వాల అని ఆయన చెప్పారు. పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావి తరాలకు ఘనంగా తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదే స్ఫూర్తితో విద్యార్థులుకూడా జీవితంలో సవాళ్ళను ఏదుర్కొని నిలబడాలని,మీరు ఉన్నత శిఖరాలకు చేరితే,దేశం ఏంతో గర్వపడుతుందని ఆయన సూచించారు. మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకు విద్యను అందిస్తున్నారని,వారి ఆశలు,కలలను నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ప్రత్యేకంగా పాఠశాల విద్యార్థినులతోకల్సి సామూహిక వందేమాతరం గీతం గేయాన్ని ఆలాపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నరసింహరెడ్డి,ఆర్.జె.డి. విజయలక్ష్మి, నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు,పాఠశాల ప్రిన్సిపాల్ వేంకటేష్,పాఠశాల టీచర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ప్రారంభమైన నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రముఖ విద్యా సంస్థ నారాయణ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఎస్ఆర్ నగర్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన కస్టంస్ విభాగం సీనియర్ టాక్స్ అసిస్టెంట్ రోహిత్ పటేల్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక,శారీరక ఎదుగుదలకు దోహదపడతాయన్నారు.చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు.సంస్థ జీఎం గోపాల రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని విధాల ఎదిగేందుకు నారాయణ విద్యా సంస్థలు ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ఏజీఎం శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఆర్ నగర్ జోన్ లోని తొమ్మిది బ్రాంచ్ లు లీగ్ లో పాల్గొంటున్నాయన్నారు. అత్తాపూర్,జూబ్లీహిల్స్,మొహదీపట్నం,కిస్మత్ పుర,శంషాబాద్,మణికొండ,హైటెక్ సిటీ,ఎస్ఆర్ నగర్,విజయనగర్ కాలని పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పోటీ పడతారని వెల్లడించారు.ఈ ప్రారంభోత్సవంలో జోన్ పరిధిలోని పాఠశాలల ప్రిన్సిపాల్స్,ఆర్ఐలు,సమన్వయకర్తలు,ఏడీలు, ఏఓలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

